# MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

**(UGC - AUTONOMOUS)**

## Report on
## Five Day Business Quiz Program
## Organized by Students Club
## 31 October to 4 November 2017




**Submitted by:**

**Dr. S. Ahamed Basha, Assistant Professor, Dept of Management Studies**

Students' Club has organised a Five Day Quiz Program for the first year MBA Students at MBA Seminar Hall during the period of 31st October to 4th November 2017.

The main objective is to update and impart the latest updates and emerging paradigms in the business world, Developing Entrepreneurial Skills, Understanding the Global Trade and Finance, World Economy & Indian GDP, Advertising and Marketing Trends of Multinational Companies, and Indian and International Financial Markets and to impart Managerial Skills to the Management students towards Global Policies, and International Trade Relations.

The quiz was conducted in three rounds:

- First Round: Industry/Companies/Sectors Identification/International Trade Relations
- Second Round: Marketing and Advertising Trends/World Economy
- Third Round: Business Current Affairs and Entrepreneurship

***Program Chief Coordinator:* Dr. S. AhamedBasha**

***Program Coordinators:* Dr. K. A. Asraar Ahamed and Dr. M. Rana Pratap**

All the first Year MBA Students i.e., 235 Members participated in the program and finally one team (4 Members) from each section was selected for the finals.

## Paper Clips:

### మిట్స్ కళాశాలలో ముగిసిన "బిజ్ క్విజ్" అవగాహన సదస్సు



**మదనపల్లి రూరల్, నవంబర్ 2 (తరుణం ప్రతినిధి) :** అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు స్టూడెంట్స్ క్లబ్ మరియు ఎంబిఎ విభాగం వారు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు "బిజ్ క్విజ్" అనే అంశంపై అవగాహన సదస్సు 5 రోజులపాటు నిర్వహించారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులకు బిజినెస్ అనగా వివిధ వ్యాపారాల్లో ఉన్న లోటుపాట్లను క్లుప్తంగా వివరించారు. ఈ సదస్సు ద్వారా ప్రపంచంలో ఉన్న వివిధ వ్యాపారాల్లో ఉన్న లాభనష్టాల గురించి వివరించి నష్టాలను ఎలా అధిగమించాలో విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ సదస్సు వ్యాపార వ్యవస్థాపకుడిగా ఎలా ఎదగాలో తెలిపారు. ప్రతి వ్యాపారాలను అభివృద్ధి చేస్తూ లాభాల బాటలో ప్రయాణించాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిలో మన రాష్ట్రంలో వ్యాపారులను స్థాపించుటకు చాలా అవకాశాలు ఉన్నాయని దీనిని సద్వినియోగం చేసుకొని వ్యాపార లావాదేవీలను, డిజిటల్ లావాదేవీలుగా మార్చుకొని దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్‌కుమార్, స్టూడెంట్ క్లూ కో-ఆర్డినేటర్ డాక్టర్ అహ్మద్ బాషా, డీన్ ఐఐఐసి డాక్టర్ రాంప్రసాద్‌రావు, ఈవెంట్ క్లబ్ కో-ఆర్డినేటర్‌గా అనార్ అహ్మద్, డాక్టర్ రాణాప్రతాప్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బిజినెస్ క్విజ్‌పోటీలను నిర్వహించారు.

## బిజినెస్‌పై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కురబలకోట నవంబర్ 2 (కెఎన్ఎన్)** అంగళ్ళు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో స్టూడెంట్ క్లబ్స్ మరియు యంబిఎ విభాగం వారు మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బిజ్‌క్విజ్ అను అంశంపై అవగాహనా సదస్సును ఐదు రోజుల పాటు నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థులకు వివిధ వ్యాపారాలలో ఉన్న లోటు పాట్లను గురించి వాటిలోని లాభ, నష్టాలను గురించి వివరించారు. అంతేకాక బిజినెస్‌లో నష్టాలను ఎలా అధిగమించాలో వివరించారు. విద్యార్థులు తమ సొంత వ్యాపారాలను ఎలా స్థాపించుకోవాలో, ఎలా ఎదగాలో తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో మన రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన పరిస్థితులను, అవకాశాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు బిజినెస్ క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంబిఎ విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్ కుమార్, స్టూడెంట్ క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ అహ్మద్ బాషా, డీన్ ఐఐఐసి డాక్టర్ రాంప్రసాద్ రావు, ఈవెంట్ క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ అన్సార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Fri, 03 November 2017
epaper.prabhanews.com//c/23402426



కార్యక్రమంలో మాట్లాడుతున్న స్టూడెంట్ క్లబ్ సమన్వయకర్త డాక్టర్ అహమ్మద్‌బాష

## దేశ ఆర్థిక వ్యవస్థకు యువతే పునాది

**కురబలకోట, న్యూస్ టుడే:** దేశఆర్థిక వ్యవస్థకు పునాది యువతేనని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల స్టూడెంట్ క్లబ్ సమన్వయ కర్త డాక్టర్ అహమ్మద్ బాష స్పష్టం చేశారు. స్టూడెంట్ క్లబ్, ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు 'బిజ్ క్విజ్' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యాపారాలపై దృష్టి సారించాలన్నారు. వ్యాపారాల్లో తలెత్తే లాభనష్టాలు, వాటిని అధిగమించే విధానాన్ని వివరించారు. దేశంలో ఉన్న అవకాశాలను వినియోగించుకుని సొంతంగా పరిశ్రమల స్థాపనకు కృషిచేయాలన్నారు. తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్‌కుమార్, ఐఐఐసీ డీన్ డాక్టర్ రాంప్రసాదరావు, ఈవెంట్ క్లబ్ సమన్వయకర్త డాక్టర్ అసార్ అహమ్మద్, డాక్టర్ రాణాప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపనకు యువత కృషి చేయాలి

**కురబలకోట:** యువత పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని స్టూడెంట్స్ క్లబ్‌కోఆర్డినేటర్ డాక్టర్ అహ్మద్ బాషా పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం స్టూడెంట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంబీఏ విభాగం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఐదురోజుల పాటుజరిగే అవగాహన సదస్సులో గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వ్యాపార రంగంలో ఎదురయ్యే లోటుపాట్లను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు తమలోని దాగి ఉన్న నైపుణ్యాలను ప్రదర్శించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసి ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు ఒత్తిడులను అధిగమించాలన్నారు. మన రాష్ట్రంలో రకరకాల వ్యాపారాలను స్థాపించుటకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశాలను కల్పిస్తోందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ అహ్మద్‌బాషా

ఒక్కరూ డిజిటల్ లావాదేవీలను అవలంభించి దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈకార్యక్రమంలో విభాగాధిపతి ప్రదీప్‌కుమార్, డీన్ రామ్‌ప్రసాద్‌రావు, కోఆర్డినేటర్ అన్సార్‌మహ్మద్, రాణాప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 03 November 2017
epaper.andhrajyothy.com//c/23402067